PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్ రైతు

సంపుటి:75 సంచిక:34 13.8.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

DR UTTHAMA HOTEL
PRESENTS
KERALA FOOD FESTIVAL
On 14 & 15-08-2004 (12-30pm to 3.30pm)
JUST RS. 123/- PER HEAD
ONAM SPECIAL
An unlimited Veg & Non Veg. Buffet
with more than 30 Exclusive Kerala Delicacies
23/976, Dhandayudha Puram, Nellore-3. Phones : 2317777 - 10 Lines

### ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మానవీయ నిర్ణయంతో లక్షలాది...

# శిథిల జీవితాలకు చిగుర్లు

హృద్రోగంతో బాధ పడే పసి పిల్లలందరికీ ప్రభుత్వ ఖర్చుతో చికిత్స చేయించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయం అందరి ప్రశంసలు అందుకుంటున్నది. ఎంతో హృదయ వైశాల్యంతో తీసుకున్న నిర్ణయం ఇది. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది పసి పిల్లలు హృద్రోగ సమస్యతో బాధ పడుతున్నారని అంచనా. వీరంతా పేద కుటుంబాలకు చెందిన వారు. గుండె ఆపరేషన్ అంటే కనీసం లక్ష రూపాయల ఖర్చు తప్పదు. పరీక్షలు చేయించుకోవాలన్నా పది పదిహేను వేలు అవుతుంది. అంత సొమ్ము సంపాదించుకోవడం పేద వారికే కాదు, మధ్య తరగతి కుటుంబీకులకు కూడా అసాధ్యం. కళ్ల ముందు తమ కన్న బిడ్డ నయంకాని రోగంతో క్రుశించి పోతుంటే చూస్తూ, మౌనంగా రోధించడం తప్ప ఏమీ చేయ లేని నిస్సహాయత - ఆ కుటుంబాలది. ఇటువంటి నిర్భాగ్యుల జీవితాలకు ఒక కొత్త వెలుగు తెచ్చే నిర్ణయం తీసుకున్నారు ముఖ్యమంత్రి. ఒక్క రాజశేఖరరెడ్డికి మాత్రమే అటువంటి నిర్ణయాలు తీసుకునే చొరవ, సాహసం, గుండె ధైర్యం వుంటాయన్నది నిజం. మరే ముఖ్యమంత్రి కూడా అందుకు పూనుకోలేదు. అందుకు కారణం - ప్రభుత్వం మీద మోయరాని భారం పడడమే. దాదాపు రెండువేల కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన నిర్ణయం ఇది. చేఖర్చుకు కూడా ఏదో ఒక బ్యాంకుకు పరుగెత్తుక వెళ్లి, అప్పు తెచ్చుకుని పూట గడుపుకోవలసిన



దుస్థితిలో వున్న రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండువేల కోట్ల రూపాయల వ్యయం అయ్యే పథకాన్ని చేపట్టడం అంటే మాటలు కాదు. ప్రభుత్వ రాబడి, వ్యయం లెక్కలు తెలిసిన రాజకీయ వాదులెవరూ ఇంత సాహసం చేయలేరు. కాని రాజశేఖరరెడ్డి పద్ధతి వేరు. ఆయనకు నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అన్న ధ్యాస వుండనే వుండడం లేదు. తాను మంచి అనుకున్నది చేసి వేయాలన్న తపన మాత్రమే వుంది. అధికారులనూ, ఆర్థిక మంత్రులనూ అడిగి నిర్ణయం తీసుకోవాలనుకుంటే ఒక్క పథకం కూడా మంజూరు చేసే అవకాశం లేదు అని తెలుసు కాబట్టి - ప్రక్కన వున్న వాడితో కూడా చర్చ చేయకుండా నేరుగా నిర్ణయాలు ప్రకటించే సాంప్రదాయం మొదలు పెట్టాడు ముఖ్యమంత్రి. 50వేల కోట్ల రూపాయల ఇరిగేషన్ పథకాలు కూడా వెనుకా ముందు చూడకుండా ప్రకటించి వేశాడు. అంత సొమ్ము ఎట్లా తెస్తారు; అది ఎట్లా సాధ్యం అని అధికారులు మెటికలు విరిచారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రాజెక్టులు కాగితాలకు పరిమితం కావలసిందే తప్ప కట్టడానికి నోచుకోవు అనే ఉద్దేశంతోనే వుండినారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం తలపెట్టిన ప్రక్కక్షణం నుంచి జాతీయ బ్యాంకులతో సహా పలు ఆర్థిక సంస్థలు మేమంటే

తరువాయి 12వపేజీలో

### తెలంగాణా రాదని తేలిపోవడంతో

# టిఆర్ఎస్ గొంతులో పచ్చి వెలక్కాయ!

ప్రత్యేక తెలంగాణా విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి టిఆర్ఎస్ అధినేతలకు గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లుగా వుంది. మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ పుణ్యాన ఐదుగురు ఎమ్పీలను గెల్పించుకున్న చంద్రశేఖరరావు - తన చేతుల మీదుగానే ప్రత్యేక తెలంగాణా వచ్చేసినట్లు కలలు కంటుండినాడు. ఏదో పోనీలే పాపం అని సోనియాగాంధీ ఆయన పట్ల కొంత సానుకూల వైఖరి ప్రదర్శించడం పెద్ద అవకాశంగా తీసుకుని పేట్రేగి పోతుండినాడు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో మాట్లాడడం తన స్థాయికి తగని పని అన్నట్లు వుండింది ఆయన ధోరణి. ఆ తీరులోనే రాజశేఖరరెడ్డి మెడలు వంచి ఆరుగురు టిఆర్ఎస్ శాసనసభ్యులను రాష్ట్ర మంత్రులుగా చేశాడు. సోనియాగాంధీ తనకు హామీ ఇచ్చింది అనే ప్రచారంతో తెలంగాణా వచ్చేసినట్లే అని బుకాయిస్తుండినాడు. రాష్ట్రపతి పార్లమెంటును ఉద్దేశించి చేసిన ప్రసంగంలో; మన్‌మోహన్ సింగ్ సంకీర్ణ ప్రభుత్వం నిర్దేశించుకున్న కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో ప్రత్యేక తెలంగాణా ప్రస్తావన రావడంతో చంద్రశేఖర రావు మాటల దూకుడుకు అడుకట్ట లేకుండా పోయింది. దానివల్ల హైదరాబాద్‌లోని ఆంధ్ర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన అయోమయానికి గురైనారు. హైదరాబాద్ నగరంలో ఇళ్ల స్థలాల ధరలు పాతాళానికి పడిపోయాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మూలపడింది. కొత్తగా పరిశ్రమలు పెట్టాలనుకున్న వారు వెనుక ముందులాడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్రం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దిగ్విజయసింగ్ - టిఆర్ఎస్ నేతల కలల పొంగు మీద నీళ్లు చిలకరించి వేశాడు. ఆయన తన రాష్ట్ర పర్యటనలో ప్రత్యేక తెలంగాణా ఇప్పట్లో అసాధ్యమని తేల్చి చెప్పడంతో చంద్రశేఖరరావుకు ఊపిరి ఆడడం లేదు. ఇదే సమయంలో సోనియాగాంధీని కలిసిన సిపిఎం, సిపిఐ నేతలు కూడా ప్రత్యేక తెలంగాణా విషయంలో సోనియాగాంధీ ఎటువంటి హామీ ఇవ్వలేదని నిర్ధారించడం టిఆర్ఎస్‌ను ఇబ్బందులలోకి నెట్టింది.

కేవలం ప్రత్యేక తెలంగాణా నినాదంతో ఏర్పడిన రాజకీయ పార్టీ -

తరువాయి 12వపేజీలో

# రెండు కులాల మధ్య సమరంగా మారుతున్న ఎమ్మెల్యేల పేచీ!

కందుకూరు శాసనసభ్యుడు మహీధర్‌రెడ్డి అదే నియోజక వర్గం మాజీ శాసనసభ్యుడు దివి శివరాంకు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటం ఆ ప్రయత్నంలో రెండు కులాల మధ్య పోరుగా పరిణమించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నది. గత రెండు ఎన్నికలలో దివి శివరాం, మహీధర్‌ను ఓడించి శాసనసభ్యుడిగా స్థిర పడ్డారు. అంతకు క్రితం కూడా ఈ ప్రాంతంలో రాజకీయంగా పలుకుబడి కల్గిన కుటుంబం వారిది. శివరాం తండ్రి దివి కొండయ్య చౌదరి కూడా రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వాడే. అయితే 1994 ఎన్నికలలో ఓడిపోయినప్పటి నుంచి నియోజక వర్గం వదలి ప్రవాస జీవితం గడుపుతుండినాడు. గెలిసేనే రాజకీయం లేకుంటే లేదు అన్నట్లు వుంటుంది మహీధర్ ప్రవర్తన. ఆయనలోని ఈ నిరాసక్తతను ఆసరాగా తీసుకుని దివి శివరాం రాజకీయంగానే కాకుండా వ్యాపార పరంగా కూడా ఆ నియోజక వర్గాన్ని తన జాగీరుగా మలుచుకున్నాడు. రిజర్వాయర్ చేపల నుంచి, జరిగే ప్రతి కాంట్రాక్టు పని వరకు ఆయన కనుసన్నలలోనే నడవడం ఆనవాయితీ అయిపోయింది. దానితో శివరాం, ఆయన అనుచరులు ఈ ప్రాంతంలో చాలా ప్రభుత్వ కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. ఎన్నికల ముందు మొదలు పెట్టిన పనులు కొన్ని ఇంకా కొనసాగుతున్నాయి. మహీధర్‌రెడ్డి ఈ పనులపై దృష్టి పెట్టి, సంబంధిత ఇంజనీర్లకు గట్టి హెచ్చరికలు చేశాడట - దొంగ బిల్లులు వ్రాసినా; ఆ కాంట్రాక్టర్లకు మితిమించి సహాయం చేసినా మీ అంతు తేలుస్తానని చెప్పాడట. తన మాట వినని ఎనిమిది మంది ఇంజనీర్లను బదలీ చేయించాడట.

> **దివి శివరాం కాంట్రాక్టు పనుల జోలికి వెళ్తే ఉప ఎన్నిక తప్పదని మహీధర్‌ను బెదరించాడట ఒక తెలుగు మాజీ మంత్రి!**

ఇది శివరాంకు కష్టం కల్గించింది. ఇంజనీర్ల సహకారం లేకుంటే తాను,

# సంస్కరణలంటే ఇవా?

చంద్రబాబు అధికారంలో కొనసాగిన తొమ్మిదేళ్లు రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల మంత్రం పఠించింది. ప్రతిరోజు దాన్నొక తారక మంత్రంవలె స్మరించేవారు. విద్యుత్ రంగంలో అయితే మరీను. ఆర్థిక సంస్కరణలు అమలు జరపకుంటే ముందు ముందు రాష్ట్రానికి భవిష్యత్తే వుండదని; ఎంత కష్టానికి వోర్చి అయినా సంస్కరణలు పాటిస్తే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ప్రజల చెవిలో పువ్వులు పెట్టి మరీ ఊదరగొట్టారు.

సంస్కరణ అంటే - మనకు తెలిసిన నిర్వచన ప్రకారం - వున్న దానిలో చెడు భాగాన్ని తొలగించి, చక్కదిద్దేది అని అర్థం. పాత దానిలోని లోపాలు సవరించదలిస్తే సంస్కరణలు చేపట్టాలి. కాని చంద్రబాబు అమలు చేసిన విద్యుత్ సంస్కరణలు రాష్ట్రాన్ని దివాళా తీయించి, భవిష్యత్తును అంధకార మయం చేసేవిగా పరిణమించడం విచారకరం. ఇది ఆయన తెలిసి చేసిన తప్పో లేక తెలియనితనంతో తీసుకున్న తెలివి తక్కువ నిర్ణయాలో తెలియదు కాని, ఆంధ్ర రాష్ట్రం వాటికి పెద్ద మూల్యమే చెల్లించవలసి వచ్చేట్లు వుంది.

ప్రభుత్వ రంగంలోని విద్యుత్ బోర్డు కంటే ప్రైవేట్ సంస్థలే నాణ్యమైన విద్యుత్‌ను నమ్మకంగా సరఫరా చేయగలవని చంద్రబాబుకు ఒక వెర్రి నమ్మకం. దానితో ప్రైవేట్ విద్యుత్ కర్మాగారాలను చిత్తం వచ్చిన రీతిలో స్థాపించారాయన. అయితే వాటి వల్ల విద్యుత్ సరఫరా మెరుగు పడక పోగా - విద్యుత్ రంగమే కుప్పకూలి పోయే ప్రమాదం దాపురించింది ఇప్పుడు. రాష్ట్రంలోని మూడు ప్రధాన విద్యుత్ కర్మాగారాలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం అవకతవకల పుణ్యంగా - వాటి నుంచి విద్యుత్ కొనడం కంటే కొనకుండా వూరకే డబ్బు చెల్లించడం చవక అవుతున్నదట. ఏటా కనీసం వెయ్యి కోట్ల వరకు వీరికి అప్పణంగా సమర్పించక తప్పదట. విద్యుత్ ఉత్పత్తికి సరిపడా గ్యాస్ వుందా లేదా అని చూడకుండా; గ్యాస్ బదులు ఇతరత్రా ఇంధనాలు వాడితే అయ్యే ఖర్చు తేడా ఎంతో అంచనా వేయకుండా, వీటి వల్ల వచ్చే ఆర్థిక పరిణామాలు పట్టించుకోకుండా ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్ల కల్గుతున్న ప్రమాదం ఇది.

విద్యుత్ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయమూ ఇట్లనే వుంది. పాత విద్యుత్ బోర్డును ముక్కచెక్కలు చేసి; ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్ వంటి భాగాలుగా చీలగొట్టాడు. వాటి వల్ల ఒనగూడిన అదనపు వుపయోగం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రభుత్వ రంగంలో కొత్తగా విద్యుత్ కర్మాగారాల స్థాపన లేకుండా జెన్‌కోను నామమాత్రావశిష్టం చేశాడు. దానివల్ల విద్యుత్ కొనుగోలు వ్యయం విపరీతంగా పెరిగి పోయింది. ఆ ధరలో కూడా చాలినంత విద్యుత్‌ను ప్రైవేటు కర్మాగారాల వారు ఉత్పత్తి చేయగలుతున్నారా అంటే అదీ లేదు. ఉత్తరప్రదేశ్‌లో కేవలం రెండు రూపాయలకు రిలయన్స్ విద్యుత్ కర్మాగారం నుంచి విద్యుత్ తీసుకునే ఏర్పాటు జరుగుతుంటే మన రాష్ట్రంలో నాలుగు రూపాయల లెక్కన చెల్లిస్తున్నాము. విద్యుత్‌రంగ సంస్కరణల కోసం ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన వేలాది కోట్ల రూపాయల అప్పు ఏమి అయ్యిందో అర్థమే కావడం లేదు. ఈనాటికీ పంపిణీ నష్టాలు తగ్గలేదు; మీటర్ల సక్రమ వినియోగం జరగడం లేదు. లైన్‌లాస్ పేరిట ఇప్పటికీ 30శాతం వరకు విద్యుత్‌ను వృధా చేస్తున్నాము మనం. విద్యుత్ ఛార్జీలు పెంచేటప్పుడు, అప్పు తెచ్చేటప్పుడు చంద్రబాబు చెప్పింది - సంస్కరణల వల్ల భవిష్యత్తులో నష్టాలు తగ్గి, పంపిణీ మెరుగు పడుతుందని. కాని ఇప్పుడు పరిస్థితి చూస్తే నష్టాలుపెరిగి, పంపిణీ అధ్వాన్నం కావడంతోపాటు; ప్రైవేట్ కంపెనీలు ఏటా వెయ్యి కోట్ల ప్రజాధనం దోచుకునే ప్రమాదం కన్పిస్తున్నది. ఈనాటికీ పల్లెలలో రోజుకు నికరంగా ఆరేడు గంటల కరెంటు ఇవ్వడం కూడా వీలు కావడం లేదు. చాలినంత కరెంటు లేక పరిశ్రమలు మన రాష్ట్రం సరిహద్దులు దాటి వెళ్లిపోతున్నాయి; కొత్తగా పరిశ్రమలు పెట్టే వారు ఒక్కరు కూడా ముందుకు రావడం లేదు. నగరాలు, పట్టణాలతో సహా రాష్ట్రం మొత్తంలో విద్యుత్ కోత తప్పడం లేదు.

చంద్రబాబు ఆర్థిక సంస్కరణల వల్ల రాష్ట్రానికి కాని, విద్యుత్ రంగానికి కాని జరిగిన మేలు ఏమిటి? ఆయన ప్రభుత్వం దృష్టిలో సంస్కరణలు అంటే ప్రైవేట్ కంపెనీలకు ప్రజల ధనం దోచి పెట్టడమా? మహారాష్ట్రలో ఎన్రాన్ కంపెనీ కథ నుంచి అయినా ఆయన పాఠాలు నేర్చుకోలేదా? ఒక రాజకీయ పార్టీని, నేతను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే - సంస్కరణల పేరిట అదే జనాన్ని మభ్యపెట్టి, వారినిట్లా నట్టేట ముంచడం తీరని అన్యాయం. అది తెలిసి చేసినా, తెలియక చేసినా చంద్రబాబు చేసింది మాత్రం ముమ్మాటికీ తప్పే. ఆ పొరపాట్లు మరొకసారి పునరావృతం కాకుండా కొత్త ప్రభుత్వమైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సంస్కరణలు అంటే ఇవి మాత్రమే అయితే మాత్రం - ప్రజలకు ఎటువంటి సంస్కరణలూ వద్దు. పాత సంస్థలు, పాత పద్ధతులలోనే పరిపాలన చేయండి చాలు.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

జమీన్ రైతు
13-8-1954
పేజీలు: 12 వెల: 0-2-0

### కాంగ్రెస్‌లో తిమ్మారెడ్డి

ఆంధ్ర స్థానిక, వ్యవసాయ శాఖా మంత్రి, లోక్‌పార్టీ మాజీ నాయకుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారు కాంగ్రెస్‌లో చేరుటకు, చిత్తూరులో జరిగిన వారి వర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వార్త వచ్చింది. లోక్‌పార్టీ నుండి విభేదించి, మంత్రివర్గంలో చేరినప్పుడే తిమ్మారెడ్డి గారికి కాంగ్రెస్‌లో చేరడం తప్ప మరొక మార్గం లేదని అందరూ అనుకున్నదే. అందువల్లనే ఈవార్త ఎవ్వరికి ఆశ్చర్యాన్ని కల్గించదు. కాంగ్రెస్‌లో వీరి ప్రవేశం చిత్తూరు జిల్లాలో సంస్థకు అధిక బలాన్ని చేకుర్చగలదు.

కాని ఆ మధ్య ఆదినారాయణరెడ్డి స్టేట్ కౌన్సిలుకు పోటీ చేయగా, చిత్తూరు జిల్లాలోని కాంగ్రెస్‌వాదులు తిమ్మారెడ్డి గారంటే వ్యతిరేకత ప్రదర్శించడం, అసలు తిమ్మారెడ్డి గారిలో వుండిన సహజ కాంగ్రెస్ వ్యతిరేకత - ఈ కారణాల వల్ల వారు కాంగ్రెస్‌లో చేరక పోవచ్చునని వూహించడం జరిగింది. కాని తిమ్మారెడ్డి గారిపై సంజీవరెడ్డి గారి పలుకుబడి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానం, బల్వంతరాయ్ మెహతా చర్చలు... యివి వారు కాంగ్రెస్‌లో చేరుటకు దోహదమిచ్చినవి. శుభం!

### నెల్లూరు ముచ్చట్లు
### గౌతు యశోదాదేవి

మాజీమంత్రి గౌతులచ్చన్న గారి ధర్మపత్ని యశోదాదేవి, కోడూరు సుభద్రాదేవి గారలు గుంటూరు గీత సత్యాగ్రహ సందర్భంలో ఎ క్లాసుతో 6మాసాలు శిక్షింపబడి రాయవేలూరుకు తీసుకొని పోబడుతున్నప్పుడు 7తేది ఉదయం గూడూరులో జిల్లా లోక్‌పార్టీ అధ్యక్షుడు పాళెపు దశరథరామిరెడ్డి, వాహిని ఎడిటరు ఉమామహేశ్వరరావు, జనపాల సుబ్బరామయ్య, కరణం రామమూర్తి ప్రభృతులు పూలమాలలు వేసి వారిని అభినందించారట. సంతోషంగా, ఆనందముఖ వికాసాలతో ఆ యిద్దరు దుహితలు పెండ్లిళ్లకు పోతున్నట్లు కనుపడడం ప్రేక్షకులకు దర్శనీయంగా వుండినది.

అమ్మాయీ యశోదాదేవీ! నీ సత్యాగ్రహ కారణాన్ని మేము అభినందించలేము గాని - వ్యక్తిగతంగా నీ సత్యాగ్రహ ధైర్య త్యాగదీక్షను మాత్రం మేము వేయినోళ్ల అభినందిస్తున్నాము. స్త్రీలు ముందుకు నడవందే యే వుద్యమమూ విజయవంతం కాలేదు. ఓ ప్రకాశం ప్రభుత్వమా! యిక ఈ సత్యాగ్రహాన్ని విరమింపజేసి గీత పని వారికి యీ నీరా పేరట కల్లు దానం కంటే భూదానం చేసి సార్థకత కల్పించవయ్యా.

### ప్రొహిబిషన్ కమిటీ

గత నెల 31తేది కలెక్టరాఫీసులో సమావేశమైన జిల్లా ప్రొహిబిషన్ కమిటీ మీటింగులో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి హనుమంతరావు గారు ప్రతిపాదించిన 'జిల్లాలో మద్య నిషేధ ప్రచారం విరివిగా కొనసాగించుటకు ఒక మోటారు వ్యానును మంజూరు చేయాలి' అను తీర్మానం ఏకగ్రీవామోదాన్ని పొంది, ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ కలెక్టర్ లేఖతో ప్రభుత్వం వద్దకు పోయిందని తెలుస్తున్నది.

తరువాయి 10పేజీలో

# రాజీనామాలు వారి ఇష్టమా?

సిద్దిపేట, ఆసిఫ్‌నగర్ ఎమ్మెల్యేలు కె.చంద్రశేఖరరావు, నాగేందర్‌లు గెలుపొంది నెల రోజులైనా గడవక ముందే రాజీనామాలు చేశారు. అమెరికాలో స్థిరపడేందుకు కడప ఎమ్పీ వై.ఎస్.వివేకానందరెడ్డి ఇదే బాటలో నడుస్తానని ప్రకటనలు చేయడం వంటివి, ప్రజా ప్రతినిధులుగా వారి బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తున్నాయి. ఐదేళ్లుండమని చట్టసభలకు పంపితే నెలలు గడవక ముందే రాజీనామా చేయడం వల్ల ఎంత ప్రజాధనం వృధా అవుతుందో అర్థమైతే ఇలాచేయరు. చీటికి మాటికి ఎన్నికల వల్ల ఎన్నో సమస్యలు. అర్ధాంతరంగా రాజీ నామా చేసిన నియోజక వర్గాల్లో ఎన్నికలు జరపకుండా కలెక్టర్లను ఇన్‌ఛార్జిలుగా నియమించి ఎన్నికలకయ్యే ఖర్చును నియంత్రించడంలో ఎన్నికల సంఘం తగిన ప్రణాళిక రూపొందిస్తే బాగుంటుంది.

నెల్లూరు డి.శైలేంద్ర

## జనవాణి

### కఠిన శిక్షలు పడేలా చేయాలి

చంపిగాని, చనిపోయి గాని సాధించేది ఏదీ లేదు. ఈ మధ్య ప్రేమే సర్వస్వమని విద్యార్థులు భ్రమపడి ఎన్నో వున్మాద చేష్టలు చేస్తున్నారు. దీనికి ఉదాహరణలే మొన్న ప్రసన్నలక్ష్మి, నిన్న శ్రీలక్ష్మి, ఈ రోజు తిరుచ్చిలో అఖిలలు ప్రేమ ఉన్మాదుల చేతిలో ప్రాణాలొదిలిన సంఘటనలు. అమ్మాయి ప్రేమించక పోతే ఆమెను హత్య చేయాలా? ఇటువంటి హంతకులకు శిక్ష తీవ్రంగా వుండాలి. అవసరమైతే దీనికోసం చట్టాలు కూడా సవరించాలి. ఈ హత్యాకాండలకు పత్రికలు, టివిలు ప్రచారం తగ్గించడం వల్ల కూడా ఫలితముంటుంది. 21వ శతాబ్దంలోకి ప్రవేశించినా అతివ సుఖంగా జీవించడం దుర్లభమై పోయింది. దీనికి కారకులెవరు?

నెల్లూరు సోలా జానకీదేవి

### శెలవు చీటి పంపిన మంత్రివర్యులు

అత్యవసరంగా సొంత పనులు తగిలినప్పుడు వుద్యోగులు శెలవు మీద వెళ్లడం రివాజు. కాని ప్రజా ప్రతినిధులో, మంత్రివర్యులో అనధికార పర్యటనపై వెళ్లేందుకు 'పై వారికి' శెలవు చీటి పంపితే అదో గొప్ప ప్రహసనమౌతుంది. గత 55 ఏళ్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య కాలగతిలో జరిగిన రెండు ఉదంతాలను విశ్లేషిస్తే మన మంత్రివర్యుల ఆలోచనా ధోరణిలో వచ్చిన మార్పును, పరిణితిని మనం పసిగట్టగలం. 1946లో అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆంధ్ర

తరువాయి 10వపేజీలో




ఉగ్గుమూడి శేషారెడ్డి గారు

| జననం | మరణం |
|---|---|
| 23.8.1914 | 27.7.2004 |

## ఉత్తరక్రియలు

మా తాత గారైన

**ఉగ్గుమూడి శేషారెడ్డి గారు**

27.7.2004తేది పరమపదించారు. వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తర క్రియలు

18.8.2004తేది ఉదయం విడవలూరులోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

మనుమడు
దేవిళ్ల హరనాథరెడ్డి - సునీత
ముని మనుమరాలు
హారతి

## నెల్లూరు సంగతులు

### పోలీసుల లాలూచీతో...
# ఇన్సూరెన్స్ కంపెనీలకు కుచ్చుటోపీ!

స్కూటర్లు, మోటారు బైకులను ఫైనాన్స్ ద్వారా కొనుగోలుచేసే వ్యక్తులు తెలివైన పథకం రచించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కుచ్చుటోపి పెట్టడం ఈ మధ్య నెల్లూరులో ఎక్కువయ్యింది. మార్కెట్‌లో నెలకొన్న పోటీ దృష్ట్యా రెండువేల రూపాయలు మొదట చెల్లిస్తే 50వేల రూపాయల వరకు విలువ చేసే వివిధ కంపెనీల స్కూటర్లు, బైకులు ఇచ్చేస్తున్నారు. ఆ తర్వాత నెలసరి వాయిదాలు ఒక యేడాది పాటు మాత్రం చెల్లించి; గుట్టుచప్పుడు కాకుండా, కాగి తాలేవీ లేకుండా ఈ వాహనాలను ఇరుగు పొరుగు జిల్లాల వారికి విక్ర యించేస్తున్నారు. వెనువెంటనే వాహనం పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసులు ముందుగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, రెండు నెలల తర్వాత వెహికల్ మిస్సింగ్ సర్టిఫికెట్ ఇస్తారు. పోలీసులకు, వాహన అమ్మకం దారుడికి మధ్య వున్న అక్రమ లాలూచీ వల్ల వాహనం దొంగలెత్తుకెళ్లినట్లు ఫైనాన్స్ కంపెనీకి చెప్తారు. పోలీసులిచ్చే వెహికల్ మిస్సింగ్ సర్టిఫికేట్ ద్వారా క్లెయిం చేసుకొన్న వాహనదారుడికి 40వేలు ఇన్సూరెన్స్ వస్తుంది. అది ఫైనాన్స్ అప్పుకి జమ అవుతుంది. దానితో, వాహ

తారువ 11వ పేజీలో



స్వర్గీయ బెజవాడ గోపాలరెడ్డి స్మారక అవార్డును ఢిల్లీ దూరదర్శన్ డిప్యూటీ డైరక్టర్ జనరల్ ఆర్.అనంత పద్మనాభరావుకు అందజేస్తున్న కార్యక్రమంలో వివేకానందరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జె.వి.రెడ్డి, జె.ఎస్.రెడ్డి, యాచేంద్ర బలరామిరెడ్డి, బి.వి.నరసింహం తదితరులు.

# కాలేజీలో కామకేళి!

పట్టణ నడిబొడ్డులో వున్న సర్వో దయా కాలేజి ఆవరణలో రాత్రి వేళల్లో చీకటి కార్యకలాపాలు ఊపందుకొన్నాయి. 10తేది రాత్రి ఇద్దరు మహిళలు, నలు గురు పురుషులు సరస శృంగార కేళిలో మునిగి వుండగా - మరో పది మంది యువకులు, ఆ నలుగురిని కొట్టి, మహిళ లను బలవంతంగా తీసుకెళ్లిన విషయం చర్చనీయాంశమైంది. రాత్రి 10 గంటలు దాటితే చాలు కాలేజి ఎదురుగా వున్న బార్‌లో మందుబాటిల్స్ తీసుకొన్న మందు బాబులు కాలేజి గ్రౌండ్‌లో కూర్చొని జల్సా చేస్తున్నారు. బయట కాలేజి గేటుకు తాళాలు వేసి వుంటారు. లోపల మాత్రం ఎక్కడెక్కడి నుంచో వచ్చేజంటలు చెట్ల క్రింద సరసాలాడు కొంటున్నారు. పదిరోజుల క్రిందట నైట్ బీట్ పోలీసులు ఈ వ్యవహారం స్వయం గా చూసి కొందర్ని పట్టుకొని ఆ తర్వాత ముడుపులు తీసుకొని వదలేసినట్లు తెలి సింది. కళాశాల యాజమాన్యం ఈ వ్యవ హారమై స్పందించి కఠిన చర్యలు తీసుకో కుంటే భవిష్యత్తులో శాంతి భద్రతల సమస్యలు వుత్పన్నమయ్యేటట్లుంది.

# తుమ్మితే వూడే ముక్కులు సెంట్రల్ లైటింగ్ కట్టడాలు

నెల్లూరు పట్టణంలో రాత్రి వేళల్లో వెలుగులు చిమ్మాలని ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో పలు అవక తవకలు చోటు చేసుకొంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభమైన ఈ పనులు ఎన్నికలు ముగిశాక కొన్ని రోజులు మందకొడిగా సాగినా ప్రస్తుతం ఊపందుకొన్నాయి. కోటి రూపాయలకు పైగా సిటి ఛాలెంజింగ్ నిధులు వెచ్చించి కనకమహల్ సెంటర్ నుంచి మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వరకు, ఆత్మ కూరు బస్టాండ్ నుంచి రామలింగాపురం జంక్షన్ మీదుగా భక్తవత్సలనగర్ వరకు పబ్లిక్ హెల్త్‌శాఖ పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టారు. బజాజ్, క్రాంప్టన్ వంటి పేరున్న కంపెనీల సహకారంతో బైపాస్ రోడ్డులో అమర్చిన స్తంభాలు, లైట్లు ఈ మధ్య వీచిన గాలులకు పక్కకు ఒరిగి పోయాయి. మద్రాస్ బస్టాండ్ నుంచి మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్ర హం వరకు ఏర్పాటు చేసిన డివైడర్ల పని పరమ నాసిరకంగా చేస్తున్నారు. రోడ్డును నామమాత్రంగా కొద్దిమేర చెక్కి సిమెంట్‌తో డివైడర్లు ఏర్పాటు చేస్తు న్నారు. దీనికి చేస్తున్న కాంక్రీటు మిక్సిం గ్‌లో సిమెంట్ ఒక భాగం, ఇసుక రెండు భాగాలు, 20 ఎంఎం కంకర నాలుగు భాగాలు కల్పాల్సి వుంది. రోడ్డు లెవల్‌కు క్రింద ఒక పొర ఇసుక, మరో పొర 40ఎంఎం కంకర మిశ్రమం. ఇతర మిశ్రమాలతో పనులు చేపట్టాల్సి వున్నా అవన్నీ జరగడం లేదు. కట్టిన డివైడర్లకు నీటితో సరిగ్గా క్యూరింగ్ చేయక పోవడం వల్ల ప్లాస్టరింగ్ పెచ్చులూడి పోతున్నది. వీటికి దృఢత్వం లేకపోవడం వల్ల అక్క డక్కడా అప్పుడే స్కూటర్లు గుద్దితేనే ఊడి, పక్కన పడిపోతున్నాయి. పబ్లిక్

### నాసిరకంగా పనులు

హెల్త్‌శాఖ ఆధ్వర్యంలోనే పనులు ఇంత నాసిరకంగా జరిగితే ఎలా? ఉన్నతాధికా రులు పనులు జరుగుతున్న తీరును ఒకసారి పరిశీలించాల్సి వుంది.

### రవాణా శాఖను వదలని ఏజంట్లు

రవాణా శాఖ కార్యాలయాల వద్ద ఏజంట్ల వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసి

తారువ 7వ పేజీలో


# జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమము మరియు సర్వ శిక్షా అభియాన్, నెల్లూరు

సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

## 57వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**2002 - 2003 సంవత్సరము నుండి ప్రాథమికోన్నత విద్యాభివృద్ధి కొరకు సర్వ శిక్షా అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది.**

**సర్వ శిక్షా అభియాన్ లక్ష్యాలు :**

★ 2003 సంవత్సరానికి బడి ఈడుగల పిల్లలను బడిలో చేర్పించడం.
★ 2007 సంవత్సరానికి ప్రాథమిక విద్యను పూర్తి చేయించడం.
★ 2010 సంవత్సరానికి అందరూ ప్రాథమికోన్నత విద్యను పూర్తి చేయడం.

**2003 - 2004 సంవత్సరంలో సాధించినవి :**

★ రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సులు నాన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సుల ద్వారా 1179 బాలకార్మికులను ప్రధాన స్రవంతిలో చేర్పించుట.
★ 50 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయుట.
★ 150 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల మంజూరు
★ 129 అసంపూర్తి పాఠశాలల భవనాల నిర్మాణం పూర్తి చేయుట
★ 107 నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం.
★ డిపిఇపి క్రింద 376, యస్.యస్.ఎ క్రింద 146 పాఠశాలలకు అదనపు గదులు మంజూరు.
★ యస్.యస్.ఎ క్రింద 173 పాఠశాలలకు త్రాగునీటి సౌకర్యాలు. 68 పాఠశాలలకు ప్రహరీ గోడ సౌకర్యం.
★ జిల్లాలోని 15టీచర్ కేంద్రాలకు భవన నిర్మాణం.
★ జిల్లాలోని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు మెయింటెనెన్స్ గ్రాంటు క్రింద రూ.5,000/- స్కూలు గ్రాంటుగా 2,000/-, ప్రతి టీచరుకు టీచరు గ్రాంటు 500/- మంజూరు.
★ యన్.పి.ఇ.జి.ఇ.యల్. క్రింద బాలికల విద్యాభివృద్ధి కొరకు సీతారాంపురం, కొండాపురం, మర్రిపాడు, దుత్తలూరు మండలాలకు ప్రత్యేక నిధులు మంజూరు.
★ తరగతిలోని విద్యార్థి ఆ తరగతికి తగిన స్థాయిని సాధించుటకు గుణాత్మక విద్యా కార్యక్రమం ఏర్పాటు.



బి.రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.,
జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్,
డిపిఇపి, నెల్లూరు

సి.నాగభూషణం
అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్
డిపిఇపి, నెల్లూరు

శ్రీమతి టి.లక్ష్మీరాజ్యం
జిల్లా విద్యాశాఖాధికారి,
నెల్లూరు



శ్రీమతి నేదురుమల్లిరాజ్యలక్ష్మి,
రాష్ట్ర ప్రాథమిక విద్య మరియు
గ్రంథాలయ శాఖా మాత్యులు

## జిల్లా వార్తలు

# వార్డెన్ ఉద్యోగాలు అమ్మేస్తున్నారు!

సాంఘిక సంక్షేమ శాఖలో డిప్యుటేషన్ పద్ధతిలో సంవత్సర కాలం పాటు పని చేయడానికి వార్డెన్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. జిల్లాలోని 23 హాస్టళ్లలో ఈ వార్డెన్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వార్డెన్ పోస్టు పాడి గేదె వంటిది కావడంతో ఈ పోస్టులకు గిరాకీ పెరిగింది. 25వేల రూపాయలు ఈ శాఖ ఉన్నతాధికారికి చెల్లించిన వారికి పోస్టులిచ్చేటట్లు ఒప్పందం కుదిరింది. ఈ వ్యవహారానికి మధ్య

**సాంఘిక సంక్షేమ శాఖాధికారుల బరితెగింపు**

వర్తిగా మరో అధికారి వ్యవహరిస్తున్నాడు. నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులను డిప్యుటేషన్‌పై అటెండర్లుగా నియమిస్తున్నారు. హాస్టళ్లలో అయితే బాగా తినవచ్చని పలువురు వీటికోసం పోటీ పడుతున్నారు. 15వేల రూపాయల ఎదురు లంచం ఇవ్వను సై అంటున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కూడా పాట పెట్టారట. అధికార్లలో ఈ బరితెగింపేమిటి? ప్రజా ప్రతినిధులు ఈ వ్యవహారాలను అడ్డుకోకుంటే ఎలా?

## సామాజిక భవనం నిరుపయోగం

వెంకటగిరిలో చేనేత కార్మికుల సౌకర్యార్థం ఏర్పేడు రోడ్డులో నిర్మించిన సామాజిక భవనం నిరుపయోగమయ్యింది. ఈ భవనం గ్రామానికి దూరంగా వుండడం వల్ల చేనేత కార్మికులు ఇక్కడకు వెళ్లడం మానుకొన్నారు. దీనితో పగలు బిచ్చగాళ్లకు, రాత్రి వేళల్లో చీకటి కార్యకలాపాలకు ఈ కేంద్రం కేంద్ర బిందువయ్యింది. వెంకటగిరి చేనేత కార్మికుల సంక్షేమం కోసం గతంలో అధికారంలో వున్న ప్రభుత్వం తీసుకొన్న చర్యలు నామమాత్రమనాలి. మెజార్టీ చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు లేవు. క్రెడిట్ కార్డులు, ఇన్స్యూరెన్స్ సౌకర్యం, చదువుకొనే పిల్లలకు స్కాలర్‌షిప్ సౌకర్యం లేదు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఈ మధ్య అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు.

## నెల్లూరు జైలు నుంచి 51 మంది విడుదల!

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు సెంట్రల్ జైలులో జీవిత ఖైదీలుగా శిక్షననుభవిస్తున్న తొమ్మిది మందితో పాటు చిన్నపాటి శిక్షలనుభవిస్తున్న మరో 42మంది ఖైదీలను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవిత ఖైదీలుగా శిక్ష పడిన వారు పదేళ్లు శిక్షననుభవించాలి. ఏడేళ్ల శిక్ష పూర్తి చేసుకొని సత్ప్రవర్తన



నెల్లూరు సౌత్ రోటరీ క్లబ్ నేతృత్వంలో పెంచలకోనలో జరిగిన సమావేశంలో మొక్కలు నాటుతున్న క్లబ్ అధ్యక్షుడు వాకాటి విజయకుమార్‌రెడ్డి, డాక్టర్ వెంకటరమణారెడ్డి తదితరులు.

కలిగి వున్న వారికి మూడేళ్ల శిక్ష నుంచి మినహాయింపు ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించింది. మూడేళ్లలోపు శిక్షలు పడిన వారు జైలుకొచ్చాక మంచిగా మెలుగుతుంటే రెండేళ్ల శిక్ష కాలం పూర్తయితే

తొరవ 8వ పేజీలో

# కావలి ఇఇ గారి లంచాల కథ అనంతం!

కావలిలోని రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో అవినీతి తిష్టవేసి వుంది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరే అవినీతి బాటన నడుస్తుండడంతో కార్యాలయం మొత్తం ఆయన్ను అనుసరిస్తున్నది. ఇఇ గారు నెల్లూరులో కాపురముంటూ వారంలో రెండు రోజులు మాత్రం డ్యూటీకి వస్తున్నారు. వచ్చిన రోజుల్లో పనులు పర్యవేక్షించకుండా కార్యాలయానికే పరిమితమై పోతున్నారు. ఈ అధికారి కార్యాలయం బయట అడుగు పెట్టాలంటే ఏదో ఒక కాంట్రాక్టరు ఆయన కారుకు పెట్రోల్ పట్టించాలి. పర్సంటేజీ ముందుగా ఇచ్చాకే బిల్లు వ్రాసిస్తారు. కార్యాలయంలో రోడ్డు రోలర్లున్నా వాటికి మరమ్మతులు చేయించకుండా ప్రైవేటు వ్యక్తులకు ఈ కాంట్రాక్టు అప్పజెప్పారాయన. రోడ్డు రోలర్ల డ్రైవర్లను ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తుండడంతో పాటు మరికొంత మందిని స్వంత పనులకు ఉపయోగించుకొంటున్నాడు. వున్నతాధికారి విధులకు సరిగ్గా హాజరు కాక పోవడం చూసి క్రింది వుద్యోగులూ అదే బాటన నడుస్తున్నారు. పనులు పర్యవేక్షించే వారు లేక డివిజన్‌లో జరుగుతున్న రోడ్ల పనులన్నీ అబందరగా తయారయ్యాయి. కాంట్రాక్టర్లు ఇష్టారీతిన రోడ్లు వేస్తూ ప్రజాధనం దోచుకొంటున్నారు. ఉన్నతాధికార్లు ఈ వ్యవహారాన్ని పట్టించుకోక పోతే కావలి ఆర్‌అండ్‌బి డివిజన్ మొత్తం భ్రష్టు పట్టిపోయే ప్రమాదముంది.

## వెంకటగిరిలో ఈవ్‌టీజింగ్

వెంకటగిరిలో ఈ మధ్య ఈవ్‌టీజింగ్ ఎక్కువయ్యింది. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలను, సాయంత్రం ట్యూషన్‌కు

తొరవ 8వ పేజీలో


# చిన్న మొత్తాల పొదుపు శాఖ, నెల్లూరు

"ఈనాటి మీ పొదుపు రేపటి మీ జీవితానికి క్రొత్త మలుపు" అన్నట్లుగా చిన్న మొత్తాల పొదుపు పథకాలు అందిస్తాయి మీ సొమ్ముకు.

1. అధిక వడ్డీ 2. అధిక భద్రత 3. ఆదాయపు పన్ను రాయితీల వంటి అవకాశాలు కలవు.

**5 సం॥లు రికరింగ్ డిపాజిట్ ఖాతా:**

1. సం॥నకు 7.50% చక్రవడ్డీ. ప్రతి మూడు మాసాలకు గణించబడుతుంది.
2. ప్రతి 100 రూ॥లకు గడువు (5 సం॥ల) తరువాత రూ. 7289/-లు లభిస్తాయి.
3. 50రూ॥ల ఖాతాపై రక్షిత పొదుపు సౌకర్యం కలదు.
4. గడువు తర్వాత (5సం॥ల) మరో 5సం॥ల వరకు పొడిగించుకునే సౌకర్యం కలదు.

**పోస్టాఫీసు నెలసరి ఆదాయ పథకం:**

1. సం॥నకు 8% వడ్డీ ప్రతి నెలా చెల్లింపుతోబాటు గడువు తరువాత 10% బోనస్ అదనంగా చెల్లించబడుతుంది.
2. వ్యక్తిగతంగా 3లక్షలు, ఉమ్మడిగా 6లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.
3. 3 సంవత్సరాల తరువాత పెట్టుబడిపై ఎటువంటి మినహాయింపు లేకుండా ఖాతాను రద్దు చేసుకోవచ్చు.

**కిసాన్ వికాస పత్రం:**

1. 8సం॥ల 7 మాసాల్లో పెట్టుబడి రెట్టింపు అవుతుంది.
2. కనీస పెట్టుబడి 100 రూ.
3. గడువుకు ముందే 2 1/2 సం॥ల తరువాత నగదు చేసుకునే సౌకర్యం.

**పోస్టాఫీసు టైం డిపాజిట్ ఖాతాలు:**

1. వ్యక్తులు, ట్రస్టులు, రెజిమెంటల్, సంక్షేమ నిధుల పేరుతో ఖాతాలు ప్రారంభించవచ్చు.
2. కనీస పెట్టుబడి 50 రూ.
3. సంవత్సరం తరువాత డిస్కౌంటుతో 2, 3, 5సం॥ల ఖాతాలు రద్దు చేసుకోవచ్చు.

**15 సం॥ల ప్రజాభవిష్య నిధి ఖాతా (పి.పి.ఎఫ్):**

1. సాలుకు 8% చక్రవడ్డీ చెల్లించబడుతుంది.
2. వ్యక్తులు / మైనరు తరపున / హిందూ ఉమ్మడి కుటుంబం తరపున ఖాతాను ప్రారంభించవచ్చు.
3. సంవత్సర కాలంలో కనీసం 500 రూ॥ల నుండి 70,000/-ల వరకు జమచేసుకోవచ్చు.
4. ఖాతాను ప్రారంభించిన 3వ సంవత్సరం నుండి రుణం పొందే సౌకర్యం.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్:**

1. కనీస పెట్టుబడి రూ. 100/-
2. 8% చక్రవడ్డీ 6 నెలలకోసారి గణించబడి గడువు తరువాత చెల్లించబడుతుంది.
3. సర్టిఫికేట్లను వ్యక్తులు / మైనరు తరపున / ట్రస్టుల పేరున కొనవచ్చు.



(అన్ని ఖాతాలకు నామినేషన్ సౌకర్యం కలదు.)

60 సంవత్సరములు దాటిన వృద్ధులకు ప్రత్యేక పొదుపు పథకం క్రింద 9% వడ్డీ రాయితీ కలిగియున్నది.

బి.రాజశేఖర్, ఐ.ఏ.ఎస్.,
జిల్లా కలెక్టర్ & చైర్మన్

వివరములకు సంప్రదించండి...

**చిన్న మొత్తాలు**
అధిక రాబడులు

కె.అరుణకుమారి ప్రత్యేక తహసిల్దారు
మరియు ఎన్.ఎస్.ఎస్. ఏజంట్స్
చిన్న మొత్తాల పొదుపు కార్యాలయం
గోల్డన్ జూబ్లీ భవనము, కలెక్టరేట్ కాంపౌండ్,
నెల్లూరు. Ph: 2331261, 2331263

# నెల్లూరు నలుచెరగుల్లో

[illegible]

## జనార్ధనరెడ్డి పదవీ స్వీకారం

మాజీ ముఖ్యమంత్రి, విశాఖ పట్నం ఎమ్పీ శ్రీనేదురుమల్లి జనార్ధనరెడ్డి పార్లమెంట్‌లో పెట్రోలియం స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా పదవీ స్వీకారం చేశారు. రెండేళ్లు ఈ పదవిలో వుంటారాయన. గత పార్లమెంట్‌లో ఆయన ఫైనాన్స్ కమిటీకి సారథ్యం వహించారు. ఆ అవకాశాన్ని - వ్యవసాయ రంగానికి, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు రుణ పరపతి పెంచాలని ఒత్తిడి తెచ్చేందుకు వాడారాయన. ఆయన సమర్పించిన ఫైనాన్సు కమిటీ నివేదిక చిదంబరం బడ్జెట్ రూపకల్పనకు ఎంతగానో వుపయోగపడింది. వ్యవసాయ ఉపకరణాలు, ట్రాక్టర్ల వంటి వాటిపై పన్నులు రద్దు; రైతులకు బ్యాంకులిచ్చే అప్పులపై వడ్డీ రద్దు; ట్రాక్టర్లకు బ్యాంకు రుణాల పెంపు వంటివన్నీ ఈ కమిటీ సిఫార్సులలో వున్నాయి. పార్లమెంట్ కమిటీలు సాధారణంగా సీనియర్ సభ్యులకు అలంకార ప్రాయంగా వుంటాయి. కాని జనార్ధనరెడ్డి గారు ఆ చిన్న అవకాశాన్ని సైతం తన సమర్థత నిరూపణకు వాడి, అందరి గుర్తింపు పొందారు. ఇప్పుడు పెట్రోలియం కమిటీ సారథ్యం లభించింది. అందులోనూ ఒక ప్రత్యేకత నిరూపించి తీరుతాడాయన. అదేమిటో వేచి చూద్దాం.

## విఆర్ కాలేజీలో భారీ భవన నిర్మాణం

పేరు గొప్ప వూరు దిబ్బ అనే సామెతకు ప్రత్యక్ష ప్రతిరూపం మన విఆర్ కాలేజి. దానికున్న పేరు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. విఆర్ కాలేజీలో వికసించిన విద్యా కుసుమాల గుభాళింపు సోకని దేశం, నగరం ప్రపంచంలో ఏదీ మిగిలిలేదనడం అతిశయోక్తి కాదు. నాలుగైదు తరాలుగా నెల్లూరు ప్రజానీకానికి, ఈ విద్యా సంస్థకు విడ తీయరాని బంధం ఏర్పడి వుంది; అంతే సజీవంగా కొనసాగుతూనే వుంది కూడా. అంత సుదీర్ఘము, ఉత్కృష్టము, ఉదాత్తము అయిన చరిత్ర కల్గిన ఆ కళాశాల ఆవరణంలోకి అడుగు పెడితే మాత్రం - ఏదో శిథిల ప్రాకారంలో తిరుగాడినట్లే వుంటుంది. మూడు, మూడున్నర దశాబ్దాలుగా కాలేజి భవన నిర్మాణంలో ఒక ప్రణాళిక, సమగ్రత, ఆధునీకత లేకుండా వ్యవహరించింది పాలకవర్గం. దాహమెనప్పుడల్లా బావి త్రవ్వినట్లు అవసరం పడినప్పుడల్లా ఎక్కడో ఒక మూల ఒక గది కట్టడం తప్ప భవన నిర్మాణానికి తగిన ప్రాధాన్యత ఇవ్వనే లేదు. విఆర్ కాలేజి వయస్సుతో పోలిస్తే మనవడి స్థాయి కూడా లేని విద్యానగర్ విద్యా సంస్థల వంటివి ఆధునిక భవన నిర్మాణంతో విశ్వవిద్యాలయాలను తలపింప చేస్తున్నా విఆర్ కాలేజి మాత్రం ఆ ముదుసలి రూపం విడిచి పెట్టడం లేదు.

ఇన్నాళ్లకు కాలేజి కార్యదర్శి ఆనం వివేకానందరెడ్డికి జ్ఞానోదయం అయినట్లుంది. కాలేజి ప్రాంగణంలో ఒక సమగ్ర భవన నిర్మాణానికి సమాయత్తం అవుతున్నారు. లా కాలేజి ప్రక్కన విశాల స్థలంలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులతో పాటు; కెమిస్ట్రీ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ కేంద్రం, ఆడిటోరియం, ఆడియో విజువల్ బోధనకు తగిన ప్రత్యేక గదులు వంటి వాటివన్నీ ఈ భవన సముదాయంలో ఏర్పాటవుతాయట. దాదాపు మూడు కోట్ల రూపాయల ఖర్చుతో, ఆధునిక డిజైన్‌తో తలపెడుతున్నారు దీన్ని. రాష్ట్ర విద్యా మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు రేపు 14తేది దీనికి శంకుస్థాపన చేస్తున్నారు.

ఈ భవనంతో పాటుగా - కాలేజి ముఖద్వారంలో కూడా ఒక ఆధునాతన కట్టడం నిర్మించవలసిన అవసరం వుంది. వీధిలో పోతూ చూసే వారికి విఆర్ కాలేజిను చూస్తే జాలి కలుగుతున్నదే తప్ప స్ఫూర్తి కల్గడం లేదు. నూట పాతికేళ్లకు పైగా చరిత్ర కల్గిన ఈ సంస్థను అంత దీన వదనంతో ప్రజలకు దర్శింప చేయవలసిన అగత్యమేదీ లేదు. విఆర్ కాలేజి పేదరికంలో కొట్టుమిట్టాడే సంస్థ కూడా కాదు. వెనుక భాగంలో కట్టబోయే భవన సముదాయంతో పాటు ముఖద్వారంలో కూడా కళాశాల చరిత్ర, స్థాయి, అంతస్తు, హోదాలను ప్రతిఫలింప చేసే అధునాతన నిర్మాణం చేపట్టమని వివేకానందరెడ్డికి మా వినతి.

## పాకిస్థాన్‌కు ప్రాకిన నెల్లూరు వైద్య సేవలు

హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆస్పత్రి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. జగమెరిగిన బ్రాహ్మడికి జంధ్యం ఎందుకన్నట్లే ఇది కూడా. నెల్లూరీయులైన డాక్టర్ కంచర్ల రవీంద్రనాథ్, డాక్టర్ రమేష్‌లు ఈ ఆస్పత్రి నిర్వహణ ద్వారా నెల్లూరు ఖ్యాతిని దేశ వ్యాప్తం చేశారు. ఇప్పుడు అది సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించింది. పాకిస్థాన్‌కు చెందిన ఐదేళ్ల పసి పాప బతుల్‌హసన్‌కు అత్యంత చవకగా, అత్యంత సులభంగా, అత్యంత జయప్రదంగా లివర్ మార్పిడి చేసి తన వైద్య సేవలతో ఆ పసి కందుకు ప్రాణం పోసింది గ్లోబల్ ఆస్పత్రి. పుట్టినప్పటి నుంచే లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఈ పసికందుకు లివర్ మార్పిడి మినహా వేరే ప్రత్యామ్నాయమే లేదని అక్కడి డాక్టర్లు తేల్చి చెప్పారట. అయితే అందుకు తగిన వసతులు పాకిస్థాన్‌లో లేవు. ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళ్లాలంటే కోటి రూపాయలకు పైగా వ్యయం అయ్యే వైద్య ప్రక్రియ ఇది. ఇటువంటి మధ్యతరగతి కుటుంబాల కోసమే లివర్ మార్పిడి ఆస్పత్రిని హైదరాబాద్‌లో నెలకొల్పి వున్న డాక్టర్ రవీంద్రనాథ్ ఆ పాపకు ప్రాణం పోయడానికి ముందుకు వచ్చాడు. కేవలం మందుల ఖర్చు మాత్రం తీసుకుని అవయవ మార్పిడి చేయించారు. ఆ పాప తండ్రే ఆమెకు లివర్ దానం చేయడం విశేషం. తతిమా అవయవాల వలె ఒకరి నుంచి ఒకరికి పూర్తిగా లివర్‌ను మార్చవలసిన పనిలేదు. ఆరోగ్యంగా వుండే లివర్‌లోని కొంత భాగాన్ని మాత్రం సేకరించి, రోగి శరీరంలోని చెడిపోయిన లివర్ స్థానంలో అమరిస్తే ఇద్దరికీ స్వస్థత చేకూరుతుంది. అదే ప్రక్రియను వీరి విషయంలోనూ అనుసరించారు. తమ బిడ్డకు ప్రాణం పోసిన ఈ అపార ధన్వంతరులకు ఆ పాకిస్థాన్ దంపతులు ఎంతగా కృతజ్ఞతలు చెప్పారో వర్ణించలేము.

తమ వైద్య ప్రావీణ్యతను మానవీయ దృక్పథంతో మధ్యతరగతి కుటుంబాలకు, దేశం ఎల్లలు కూడా దాటి అందచేస్తున్న రవీంద్రనాథ్, రమేష్‌లకు మా అభినందనలు.

## చదువుల మంత్రి

చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ ఈ రోజు (13తేది) జిల్లా పర్యటనకు వచ్చారు. కోట, వాకాడు మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. 14తేది వెంకటగిరిలో పర్యటిస్తారు. 15తేది నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, సాయంత్రం వరకు స్వర్ణముఖి అతిథి గృహంలో బస చేస్తారు. 16తేది బాలాయపల్లి, ఓజిలి మండలాల్లో పర్యటించి రాత్రికి గూడూరులో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాద్ వెళ్తారు.

## తెల్లకార్డుంటే రూ 100కే మునిసిపల్ కొళాయి

మునిసిపాలిటీ పరిధిలో తెల్లరేషన్ కార్డున్న ప్రజలకు కేవలం 100 రూపా

తరువాయి 7వపేజీలో



శివధర్‌రెడ్డి, ఐ.పి.ఎస్.,
ఎస్పీ, నెల్లూరు



అభినందన మందారమాల

విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిర్భీతికి
నిలువెత్తు రూపం మీరు
ఐక్య రాజ్యసమితి శాంతి దళంలో
విరబూసిన కుసుమం మీరు
శాంతి భద్రతల స్థాపనలో సంఘవిద్రోహులకు
ఎదురొడ్డి నిల్చి ధీరుడనిపించి
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాకరమైన
'శౌర్యపతాకాన్ని' ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారి
చేతుల మీదుగా ఆగష్టు 15న అందుకోంటున్న
మీరు మాకు స్ఫూర్తి ......
అందుకే అందుకోండి మా అభినందనలు.

నెల్లూరు టౌన్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది

